# హెచ్ఐవిపై అవగాహన కల్పించాలి

## జెడి శీలం

గుంటూరు, జనవరి 22, ప్రభాతవార్త

ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రజా ప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేయాలని పార్లమెంటరీ ఫోరం జాయింట్ కన్వీనర్ జె.డి.శీలం అన్నారు. మంగళ వారం జిల్లా పరిషత్ సమావేశపుహాల్లో ప్రజాప్రతినిధులకు హెచ్ఐవి,ఎయిడ్స్ పై ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు లో ఆయన ముఖ్య అతిధిగా ప్రసంగించారు. భారతదేశం లో ఎయిడ్స్ కు ప్రజలు గురికాకుండా చైతన్యవంతం మండల పరిషత్ అధ్యక్షులను, ఎంపిటిసిలలో మండలస్థాయి ఫోరం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సర్పంచ్,వార్డు సభ్యుల తో గ్రామ ఫోరం కమిటీలను ఎయిడ్స్ పై విస్తృత ప్రచారం చేసి దేశ భవిష్యత్తును కపాడాలని ఆయన కోరారు. జిల్లాపరిషత్ చైర్ పర్సన్ కూచిపూడి విజయ మాట్లాడుతూ ఎయిడ్స్ సోకుండా సురక్షిత ఆర్థికంగాను,సామాజిక సహాయం అందించేందుకు ప్రజా ప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని ఆయన కోరారు. మండలస్థాయిలో ఏ ప్రాంతాల్లో ఎంత మంది ఎయిడ్స్ రోగులు ఉన్నారు, వారికి ఏ రకమైన సహాయం అందించారు అనే విషయాలను గుర్తించాలని ఆయన ప్రజా ప్రతినిధులను కోరారు. జిల్లాపరిషత్ ప్రాంగణంలో కొత్తపేట మహిళామండలి వారు వీరహనుమాన్ యువజన సేవాసంఘం వారు ఎయిడ్స్, హెచ్ఐవి ఎలా వ్యాప్తిచెందు తుందనే విషయాలను వివరించారు. కండోమ్ ఎలా



మంగళవారంనాడు సదస్సులో ప్రసంగిస్తున్న పార్లమెంటరీ ఫోరం జాయింట్ కన్వీనర్ జె.డి.శీలం. చిత్రంలో ఫోరం కన్వీనర్ డాక్టర్శైలజానాథం, జెడ్పిచైర్పర్సన్ కూచిపూడి విజయ, జిల్లాకలెక్టర్ ఆలీరఫత్

చేసేందుకు 2004లో ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటర్స్ ఫోరంను ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎయిడ్స్ పట్ల సమాజంలో ఉన్న వివక్షతను,అపోహలను తొలగించి స్థానిక నాయకులు,ఎంఎల్ఎలతో పాటు కృషి చేసేందుకు ఈ ఫోరం ప్రారంభించినట్టు ఆయన చెప్పారు. కేంద్ర స్థాయిలో 12రాష్ట్రాల్లో పార్లమెంటరీ ఫోరాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ జెడ్పిటిసిలతో కలిసి జిల్లాలో ఫోరంలను, ఏర్పాటు చేసి ఎయిడ్స్ వ్యాధి ఏ పద్ధతుల్లో సోకుతుందో ప్రజలకు తెలియచేయాలని ఆయన కోరారు.ఆంధ్రప్రదేశ్ శాసనసభఫోరం కన్వీనర్ డాక్టర్ శైలజానాథం మాట్లాడుతూ దేశంలో 5లక్షల మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉన్నారని చెప్పారు. ఎయిడ్స్ బారిన పడ్డ కుటుంబాలు నిరాశ్రయులు అయ్యారని అన్నారు. రాబోయే రాజుల్లో మానవాళి అంతరించిపోయే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో లైంగిక సంపర్కం పాటించాలని సలహాఇచ్చారు.. ముందు జాగ్రత్తలు పాటించి జిల్లా ఎయిడ్స్ రహిత జిల్లాగా ప్రకటించాలన్నారు. హెచ్ఐవి ఎయిడ్పై పోరాటం పాల్గొంటామని ఆమె ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞచేయించారు. జిల్లా కలెక్టర్ ఆలీరఫత్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను గౌర విస్తామన్నారు. ఎయిడ్స్ బారిన పడిభర్తలు మరణించిన స్త్రీలకు, వారి బిడ్డలకు సామాజిక రక్షణ లేక పెడదోవ ప డుతున్నారని అన్నారు. వారికి వైద్యపరంగా, ఉపయోగించాలి? సురక్షిత పద్ధతులను తెలియచేసే ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

శాసనమండలి సభ్యుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, గుంటూరు -1 శాసనసభ్యులు సుభానీ, ఎ.పి.శాసనసభ ఫోరం కన్వీనర్ బి.గంగము,డాక్టర్ సి.వసంతకుమార్, డాక్టర్ ధర్మపాల్,డాక్టర్ ఉమాదేవి, జిల్లాపరిషత్ చీఫ్ఎగ్జిక్యూటివ్ అధికారి పి.దుర్గాప్రసాద్, తదితరులు ఈసమావేశంలో పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న 'గ్లోబల్' వైద్యులు

# ఉచిత వైద్యశిబిరం

బాపట్లటౌన్, జనవరి 22, ప్రభాతవార్త

తెలుగు జాతీయ దినపత్రిక 'వార్త', గ్లోబల్ హెల్పింగ్ హ్యాండ్స్,రోటరీక్లబ్ల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని 3వవార్డులో మంగళవారం రాత్రి ఉచితవైద్యశిబిరం నిర్వహించారు.ఈసందర్భంగా జరిగినసభకు రోటరీక్లబ్ అధ్యక్షులు కొక్కిరాల కోటేశ్వరరావు అధ్యక్షత వహించి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పేదలకు ఉచిత వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పట్టణంలోని ప్రజలకు ప్రతినెల వైద్యసేవలు అందిస్తున్న గ్లోబల్ హెల్పింగ్ హ్యాండ్స్, 'వార్త' దినపత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసు_న్నామన్నారు. ఈ ఉచితవైద్యశిబిరాన్ని ప్రతినెలా 22వతేదీ నిర్వహించటం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా సుమారు 260మంది ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితం మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్లోబల్హెల్పింగ్ హ్యాండ్స్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కె.ఉదయకుమార్, వైద్యులు డా॥ జైనభా, డా॥ ప్రసన్నకుమార్, డా॥రమేష్తోపాటు లూసీజేవియర్, ఎలీసా, విజయ్కుమారి, సంధ్య, శారద, మెర్సి, సత్యం, కిషోర్, యోనా, రోటరీక్లబ్ కార్యదర్శి కారుమంచి అనీల్కుమార్, ఇ.హరిబాబు, కె.హరినాథగుప్తా, బూర్లె రామసుబ్బారావు, ఎస్.రమేష్బాబు పాల్గొన్నారు.

# బాలారిష్టాల మధ్య ఎత్తిపోతల పనులకు శ్రీకారం

**నాగార్జున సాగర్ కుడికాల్వ చెంతనే ఉన్నా నేటివరకు ఆ గ్రామానికి సాగునీరు కాదుకదా..కనీసంమంచినీరు కూడా దరిచేరని దుస్థితి. తమ గ్రామ పొలాలు పచ్చని పైర్లతో కళకళలాడాలని ఏళ్ళ తరబడి ఎదురుచూస్తున్న రైతుల కలలు నేడు నెరవేరబోతున్నాయి.**

కారంపూడి, జనవరి 22, ప్రభాతవార్త

మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామ శివారులో సుమారు 3.85 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభం కానున్నాయి. 1255 ఎకరాల ఆయకట్టుతో 120 హార్స్ పవర్ కలిగిన 3 పంపుసెట్ల ద్వారా సుమారు 8 కిలోమీటర్ల వరకు పైపులైన్తో సాగునీరు అందించనున్నారు. డిఇఇ వి. పూర్ణచంద్రరావు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ రానున్న వ్యవసాయ కాలానికి పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సి ందిగా కాంట్రాక్టర్కు సూచించటం జరిగిందని పేర్కొన్నారు. సాధ్యమైనంతవరకు త్వరితగతిన ఈ పథకాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ఎత్తిపోతల పథకం కింద లబ్దిపొందే 785 మంది రైతులు ఒక కమిటీగా ఏర్పడాల్సి ఉంది. ఈ క్రమంలో గ్రామంలో రైతులు ఒకతాటి పైకి రాకపోవటంతో పథకం ఆదిలోనే ఒడిదుడుకులను ఎదురొ ్కంది. దీంతో గ్రామానికి చెందిన రైతులు ఎట్టకేలకు ఒ ఒప్పందానికి రావటం, ఇరువర్గాల వారు నియోజకవర్గ ఎమ్మెల్యే వద్దకు వెళ్ళి సమస్యను పరిష్కరించుకున్నట్లు తెలిసింది. కమిటీ అధ్యక్షులుగా చప్పిడి విజయలక్ష్మి, కార్యదర్శిగా గాడిపర్తి పూర్ణయ్యలతో సభ్యులు కమిటీని ఏర్పర్చుకున్నారు.



శిలాఫలకం



ఎత్తిపోతల పథకం నిర్మాణ ఏరియల్ వ్యూ

## ప్రాజెక్టు ఒకచోట.. శిలాఫలకం మరోచోట :

సాగర్ కుడికాల్వకు కుడిదిక్కున వచ్చే సిఫేజ్ వాటర్ను ఆధారంగా చేసుకొని ఎత్తిపోతల పథక నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. అనుకూలమైందిగా కావటంతో అధికారులు ఈ ప్రదేశంలో నిర్మాణాలకు రూపకల్పన చేశారు. ఇదిలా ఉండగా పేటసన్నెగండ్ల గ్రామ ముఖద్వారం వద్ద జూన్ 2007 ఒకటవ తేదీన నియోజకవర్గ ఎమ్మెల్యే శిలా ఫలకాన్ని ప్రారంభించారు. ఆనాటి నుండి అనేక కారణాల రీత్యా పనుల ప్రారం భానికి జాప్యం నెలకొంది. ఇదిలా ఉండగా ఆనాటి టెండర్లను పొందిన కాంట్రాక్టర్ నిర్మాణ వ్యయం పెరుగుతుందన్న సాకుతో పనులు ప్రారంభానికి సుముఖత వ్యక్తం చేయకపోవటంతో ఈ పరిస్థితి నెలకొనివుందని పలువురు రైతులు పేర్కొన్నారు.

ఎన్నో ఏళ్ళ తరువాత తమ పంట పొలాలకు సాగునీరు అందుబాటులోకి రానునుండటంతో రైతులు ఆనందం వ్యక్_ం చేస్తున్నారు. అధికారులు నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా కోరుతున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి లక్ష్మారెడ్డి కృషి ఫలితంగా తమ కష్టాలు తొలగనున్నాయని రైతులు వెల్లడించారు.



పైపులైన్ వేసేందుకు సిద్ధం చేసిన పైపులు